విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న మెదక్‌టుడే దినపత్రికలో విలేకరులుగా పనిచేయుటకు బ్యూరో, మండలాల , జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

మెదక్ టుడే తెలుగు దినపత్రిక MEDAK TODAY

Call us now! 9494117870

RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY తెలుగు దిన పత్రిక...

గురువారం, జూలై 04 2025 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 263

## పెట్టుబడులకు కేంద్రంగా తెలంగాణ

**హైదరాబాద్, జులై 03:** రాష్ట్రంలో హైదరాబాద్‌ను ప్రపంచ పెట్టుబడులు కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం మహేశ్వరంలో మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ తయారీ యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మహేశ్వరంలో మలబార్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు.డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ రైజింగ్ – 2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించబోతున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించారు. రాబోయే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నామన్నారు. మహేశ్వరంలో ఫోర్త్ సిటీ భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించ బోతున్నామని పేర్కొన్నారు.ప్రభుత్వాలు మారినా మన పారిశ్రామిక పాలసీలను మార్చుకో లేదని గుర్తు చేశారు. పెట్టుబడులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తూ ముందుకు వెళుతున్నామని ఆయన పేర్కొన్నారు. పెట్టుబడులను ఆకర్షించడమే కాదు.. వారికి లాభాలు చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని



వివరించారు. తెలంగాణ ప్రభుత్వంపై నమ్మకం ఉంచి యూనిట్ ఏర్పాటు చేసిన మలబార్ గ్రూప్‌నకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు.హైదరాబాద్ చేరుకున్న ఏఐసీసీ చీఫ్..తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే గురువారం సాయంత్రం హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో దిగిన ఆయనకు సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రి వర్గ సహచరులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. అనంతరం ఆయన నగరంలోని తాజ్ కృష్ణ హోటల్‌కు చేరుకోనున్నారు.అయితే మంత్రి పదవి ఆశించి భంగపడ్డ పలువురు ఎమ్మెల్యేలతో ఖర్గే భేటీ కానున్నారు. అందు కోసం వారికి ఇప్పటికే ఖర్గే అపాయింట్‌మెంట్ ఇచ్చారు. అందుకోసం.. ఇప్పటికే ఆది శ్రీనివాస్, బాలు నాయక్, మల్‌రెడ్డి రంగారెడ్డి, ప్రేమ్ సాగర్ రావు, సుదర్శన్ రెడ్డి తదితరులు తాజ్ కృష్ణా హోటల్‌కు చేరుకున్నారు. అలాగే తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళీ, అగ్రికల్చర్ యూనివర్సిటీ వీసీ అల్దాస్ జానయ్య సైతం ఖర్గేతో భేటీ కానున్నారు.జులై 4వ తేదీన నగరంలోని ఎల్బీ స్టేడియంలో పార్టీ కార్యకర్తలతో భారీ సభ జరగనుంది. ఈ సభకు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఆ సందర్భంగా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు క్యాడర్‌కు ఆయన దిశానిర్దేశం చేయనున్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి భారీగా కేడర్‌ను ఈ సభకు తరలించేందుకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. మరోవైపు శుక్రవారం జరగనున్న ఈ సభకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది.

## రెండేళ్లలో రెండు లక్షల మంది ఏఐ నిపుణులు


**హైదరాబాద్,** రెండేళ్లలో రెండు లక్షల మంది తెలంగాణ యువతను అత్యుత్తమ ఏఐ రంగ నిపుణులుగా తీర్చిదిద్దాలని సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆ దిశగా అంతర్జాతీయ ప్రమాణాలతో త్వరలోనే ఏఐ యూనివర్సిటీని ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఈరోజు (బుధవారం) టీ హబ్ లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో దేశంలో తొలి ఏఐ అనుసంధానిత "తెలంగాణ డేటా ఎక్స్ఛేంజ (టీజీడెక్స్)" ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు."ప్రస్తుతం ఏఐ అంటే కేవలం ఎమర్జింగ్ టెక్నాలజీ మాత్రమే కాదు. మానవ జీవితాలను ప్రభావితం చేసే శక్తి. కొత్తగా ఎన్నో అవకాశాలు సృష్టించింది. ఈ మార్పును అందిపుచ్చుకుని తెలంగాణను గ్లోబల్ క్యాపిటల్ ఆఫ్ ఏఐగా తీర్చి దిద్దేందుకు మా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. ఆ దిశగా ఇప్పటికే తెలంగాణ ఏఐ స్ట్రాటజీ రోడ్ మ్యాప్ ను రూపొందించుకుని ఆ దిశగా వడివడిగా అడుగులు వేస్తోంది" అని ఈ సందర్భంగా ఆయన వివరించారు.దేశంలో తొలి ఏఐ డేటా ఎక్స్ఛేంజ"ఏఐను ప్రజలందరూ సమర్థవంతంగా వినియోగించుకునేలా%% అనేక సమస్యలకు పరిష్కారం చూపించేలా టీజీడెక్స్ పేరిట డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ను జైకా సహకారంతో అందుబాటులోకి తీసుకొచ్చాం. దీని రూపకల్పనలో బెంగళూరు ఐఐ ఎస్ సీ వ్యూహాత్మక సహకారం అందించింది. ఇది దేశంలో ఏర్పాటైన మొట్టమొదటి ఏఐ డేటా ఎక్స్ఛేంజ్. ఇది కేవలం డేటా ప్లాట్‌ఫామ్ మాత్రమే కాదు. ప్రజాస్వామ్యాత్మకమైన టెక్ పౌరసత్వానికి బలమైన పునాది. ప్రభుత్వ శాఖలు, స్టార్టప్స్, విద్యాసంస్థలు, పరిశోధకులు, యువత అంతా ఒకే వేదికపైకొచ్చి ఎన్నో సమస్యలకు పరిష్కారాలను అభివృద్ధి చేసేందుకు దారి చూపుతుంది. ఇప్పటికే 480కి పైగా డేటాసెట్స్, 3వేలకు పైగా ఏఐ స్టార్టప్స్ ఇందులో భాగస్వామయ్యాయి" అని చెప్పారు.ఎవరికీ ప్రయోజనం'టీజీడెక్స్ ద్వారా రైతులకు మేలు చేసే అగ్రిటెక్ స్టార్టప్స్‌కు డేటా లభిస్తుంది. రోగులకు మరింత సమర్థవంతంగా సేవలు అందించేందుకు ఆరోగ్య శాఖకు అవసరమైన ఏఐ మోడల్స్ ను అభివృద్ధి చేయొచ్చు. విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి కి ఉపయోగపడుతుంది. గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్ గా తెలంగాణను తీర్చిదిద్దేలా నూతన ఆవిష్కరణలకు దిక్సూచిగా మారుతుంది. పౌర సేవలను సమర్థవంతంగా ప్రజల ముంగిటకు చేర్చేందుకు ప్రభుత్వానికి ఉపయోగపడుతుంది. ఒక్క మాటలో చెప్పాలంటే ఒకే దగ్గర సమాచారం అంతా అందుబాటులో ఉంటుంది. ప్రస్తుతం సమాజం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారాలను కనుగొనేందుకు మార్గం సుగమం అవుతుంది" అని వివరించారు



## సిగాచి దుర్ఘటన

### ఇంటర్వ్యూకు వచ్చిన యువతి అదృశ్యం

**హైదరాబాద్, జులై 3:** పాశమైలారంలో సిగాచి పరిశ్రమ వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఘటనా స్థలంలో శిథిలాలను తొలగిస్తున్నారు. అయితే సిగాచి పరిశ్రమలో ఇంకా పది మంది ఆచూకి లభించలేదు. ఇదిలా ఉండగా.. సిగాచి పరిశ్రమలో ప్రమాదం జరిగిన టైంలో ఇంటర్వ్యూకు వచ్చిన ఓ యువతి గల్లంతైంది. సోమవారం (జూన్ 30) ఉదయాన్నే ఓ యువతి సిగాచి కంపెనీలో ఇంటర్వ్యూకి వచ్చింది. ఆమె హెచ్ఆర్ ఛాంబర్‌కు వెళ్లిన సమయంలో ప్రమాదం చోటు చేసుకుందని ఇతర కార్మికులు చెబుతున్నారు. అయితే ఇప్పటి వరకు ఆ యువతి జాడ తెలియని పరిస్థితి. ఆమె ఎవరు, ఎక్కడి నుంచి వచ్చిందనే విషయంపై కూడా స్పష్టత లేదు. శిథిలాలను తొలగిస్తే క్లారిటీ వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.మరోవైపు సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో మృతుల సంఖ్యపై కూడా సరైన క్లారిటీ లేదు. మొదట 40 అని చెప్పి తరువాత 38 మంది చెందినట్లు ప్రకటించారు. మరో 35 మంది ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు 18 మృతదేహాలను కుటుంబసభ్యులకు అప్పగించారు. ఇక సిగాచి పరిశ్రమ వద్ద గల్లంతైన వారి కోసం బంధువులు ఎదురుచూస్తున్నారు. ఘటన జరిగి




నాలుగు రోజులైనా ఇప్పటికి తమ వారి ఆచూకీ చెప్పడం లేదంటూ ఆందోళనకు దిగారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కుమారుడి కోసం తండ్రి ఆవేదన కాగా.. కుమారుడి జస్టిన్ ఆచూకీ తెలియలేదు అంటూ తండ్రి రాందాస్ కన్నీరు పర్యంతమయ్యారు. మర్పు నగర్‌కు చెందిన జస్టిన్ (22) ఆచూకీ తెలపడం లేదంటూ కుటుంబీకులు, బంధువుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారి ఆందోళనను అడ్డగించిన పోలీసులు... వారిని పరిశ్రమ నుంచి పంపించేందుకు యత్నించారు. దీంతో జస్టిన్ తండ్రి రాయితో తలబాదుకుని రోదించడంపరిశ్రమలో జరిగిన ప్రమాదంలో అక్కడి వారిని కంటతడి పెట్టించింది. రాయితో తలపై గాయం చేసుకున్న రాందాస్‌కు వైద్యులు చికిత్స అందించారు. రాందాస్‌కు పోలీసు, ఇతర విభాగ అధికారులు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. సిగాచి పరిశ్రమ వద్దకు ఎక్స్పర్ట్ కమిటీ రాకతో పరిసర ప్రాంతాల్లో పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.మీడియాపై ఆంక్షలుసిగాచి పరిశ్రమ వద్ద మీడియాపై ఆంక్షలు విధించారు. పరిశ్రమ వద్ద నుంచి మీడియాను బలవంతంగా దూరంగా పంపించారు పోలీసులు. బాధిత కుటుంబాల ఆందోళనను కవర్ చేస్తున్నారనే కారణంతో మీడియాను పోలీసులు బయటకు పంపించినట్లు తెలుస్తోంది.

## మొరాయించిన ఎప్‌సెట్ సర్వర్

**హైదరాబాద్, :** ఎప్‌సెట్ వెబ్ కౌన్సెలింగ్‌లో బుధవారం సాంకేతిక సమస్య తలెత్తింది. సర్వర్ మొరాయించడంతో రెండు గంటలపాటు విద్యార్థులు తిప్పలు పడ్డారు. ఒకవైపు వర్షం పడుతుండటం, మరోవైపు సాంకేతిక సమస్య తలెత్తడంతో విద్యార్థులు అవస్థలు పడ్డారు. సికింద్రాబాద్‌లోని ఓ సెంటర్‌లో తాము వర్షంలో తడవాల్సి వచ్చిందని విద్యార్థులు వాపోయారు. ఎట్టకేలకు అధికారులు స్పందించి సాంకేతిక సమస్యను పరిష్కరించారు.జూన్ 28న ప్రారంభమైన వెబ్ కౌన్సెలింగ్‌కు ఈ నెల 7 వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశమున్నది. మంగళవారం నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేపట్టారు. అటూ రిజిస్ట్రేషన్, ఇటూ సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేపట్టడంతో బుధవారం సాంకేతిక సమస్యలు తలెత్తాయి. ఎట్టకేలకు సమస్యను పరిష్కరించారు. ఈ విషయంపై ఎప్‌సెట్ క్యాంపు ఆఫీసర్ బీ శ్రీనివాస్‌ను 'నమస్తే తెలంగాణ' ఫోన్‌లో సంప్రదించగా ఆయన స్పందించలేదు. 83వేల మంది దరఖాస్తు ఎప్‌సెట్ వెబ్‌కౌన్సెలింగ్‌కు బుధవారం వరకు 83,378 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 22,827 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యారు. ఈ నెల 6 నుంచి 10 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. 13న మాక్ సీట్ల కేటాయింపు ఉంటుం ది. 14, 15న ఆప్షన్లు మార్చుకోవచ్చు. 18న సీట్లు కేటాయిస్తారు.

## సోనియా, రాహుల్ ను

### విచారించాలి కోర్టు అనుమతి కోరిన ఈడీ

**న్యూ ఢిల్లీ** నేషనల్ హెరాల్డ్ కేసు లో కీలక పరిణామం చోటుచేసుకుంది. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ , రాహుల్ గాంధీ లను విచారించేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ, ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో ఈడీ అధికారులు పిటిషన్ దాఖలు చేశారు. యంగ్ ఇండియా కంపెనీ పేరిట అక్రమాలు జరిగాయని.. దాదాపు రూ.2 వేల కోట్ల మనీలాండరింగ్ జరిగిందంటూ ఈడీ అభియోగం మోపింది ఈ కేసులో ఇప్పటికే సోనియా, రాహుల్ సహా తదితరులపై ఈడీ ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. అంతేకాదు.. యంగ్ ఇండియన్ సంస్థ ద్వారా అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ ఆస్తులను అక్రమంగా స్వాధీనం చేసుకున్నారని ఈ ఛార్జ్‌షీట్‌లో ఈడీ స్పష్టం చేసింది. దీని నుంచి రూ. 2,000 కోట్ల విలువైన ఆస్తులను అక్రమంగా వారు పొం దారని ఆరోపించింది. ఈ నేపథ్యంలోనే సోని యా, రాహుల్ ను విచారించేందుకు అనుమతి ఇవ్వవలసిందిగా ఈడీ అధికారులు కోరారు.




## హైదరాబాద్ చేరుకున్న ఏఐసీసీ చీఫ్



**హైదరాబాద్ :** చారిత్రక నేపథ్యం ఉన్న కాంగ్రెస్ పార్టీ కీలక సమావేశం హైదరాబాద్‌లో జరగనుంది. ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే చీఫ్ గెస్ట్‌గా ఈ సమావేశానికి వస్తున్నారు. ఎల్బీ స్టేడియంలో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు పార్టీ రెడీ అయ్యింది. గ్రామ, మండల, జిల్లా స్థాయి నేతల ంతా ఈ సమావేశానికి రాను న్నారు. ఇప్పటికే పీసీసీ నుంచి పార్టీ లీడర్లకు ఆదేశాలు అందాయి. అయితే.. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గే రాకతో పార్టీలో కాస్త కాకరేపినట్టు కనిపిస్తోంది. ఇటీవల గుజరాత్‌లో ఏఐసీసీ ఆధ్వర్యంలో పార్టీ పరంగా భారీ సమావేశం జరిగింది. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గే దేశవ్యాప్తంగా పార్టీ నేతలను ఉద్దేశించి ఇంట్రెస్టింగ్ పొలిటికల్ కామెంట్స్ చేశారు. పని చేసే వాళ్లు మాత్రమే పార్టీలో ఉండాలని.. పని చేయని వాళ్లు రిటైర్మెంట్ తీసుకోవాలని మొహమాటం లేకుండా చెప్పేశారు. ఇక పార్టీ బలోపేతంలో జిల్లా కాంగ్రెస్ కమిటీలు క్రియాశీలక పాత్ర పోషిస్తా యని, అందుకే డీసీసీ కమిటీల పవర్స్ పెంచే ఆలోచనలో ఉన్నట్లు ఖర్గే చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో జులై 4వ తేదీన హైదరాబాద్‌లో జరిగే సమావేశంలో ఎలాంటి నిర్ణయాలు తీసు కుంటారోనని అందరిలోనూ టెన్షన్ నెలకొం ది.పీఏసీ కార్యవర్గ భేటీలో దిశానిర్దేశ ం..జులై 4వ తేదీన ఉదయం గాంధీ భవన్‌లో పీఏసీ (పొలిటికల్ యాక్షన్ కమిటీ) విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో నేతలకు దిశానిర్దేశం చేయనున్నట్టు తెలుస్తోంది. పీఏసీ భేటీ అనంతరం జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమంలో ఖర్గే పాల్గొంటారని పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ వెల్లడించారు. ఇక.. కార్యకర్తల ఓపెన్ మీటింగ్ రేపు సాయంత్రం జరగనుంది. దేశవ్యాప్తంగా పర్యటిస్తున్న ఖర్గే అందులో భాగంగానే హైదరాబాద్ వస్తున్నట్టు తెలుస్తోంది. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో కార్యకర్తల సమావేశానికి ఈ మేరకు భారీ ఏర్పాట్లు చేశారు.

## తుది దశలో చర్చలు.

ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారత్–అమెరికా మధ్యంతర వాణిజ్య ఒప్పందంపై ఉత్కంఠ కొనసాగు తోంది. ఈ ఉత్కంఠకు మరో 48 గంటల్లో తెరపడే సూచనలు కనిపిస్తున్నాయి. రెండు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందంపై జోరుగా చర్చలు జరుగుతున్నాయి. వాషింగ్టన్‌లో జరుగుతున్న ఉన్నతస్థాయి చర్చలు తుది దశకు చేరుకున్నట్లు తెలిసింది. మరో రెండు రోజుల్లో ఇరు దేశాల మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదరనున్నట్లు తెలుస్తోంది. చర్చలు చివరి దశలో ఉన్నాయని, రానున్న 48 గంటల్లో ఒప్పందం ఖరారయ్యే అవకాశం ఉందని సమాచారం. ఈ మేరకు సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. భారత ఉత్పత్తులపై అమెరికా ఇప్పటికే 10 శాతం టారిఫ్ విధిస్తున్న విషయం తెలిసిందే. అయితే, అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత ట్రంప్ భారత్ సహా పలు దేశాలపై అదనపు సుంకాలను ప్రకటించారు. ఏప్రిల్ 2న మన దేశంపై ట్రంప్ 26 శాతం అదనపు సుంకాన్ని



విధిస్తున్నట్లు ప్రకటించారు. అయితే, అదనపు సుంకాలను జులై 9 వరకూ నిలిపివే స్తున్నట్లు ట్రంప్ యంత్రాంగం గతంలోనే ప్రకటించింది. అంతలోపు ఆయా దేశాలు మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదుర్చుకో వాల్సి ఉంటుంది. లేదంటే, జులై 9 నుంచి అదనపు సుంకాలు వడ్డిస్తారు. అంతలోపే వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాలని ఇరు దేశాలూ భావిస్తున్నాయి. ఈ అదనపు 26 శాతం సుంకం నుంచి పూర్తిగా మినహాయింపు ఇవ్వాలని భారత్ కోరుతోంది.

## జై భోలో అమర్‌నాథ్

**జమ్మూకశ్మీర్** 36 రోజుల పాటు జరిగే పవిత్ర అమర్‌నాథ్ యాత్ర ఘనంగా ప్రారంభమైంది . దేశం నలుమూలల నుంచి వేలాదిగా తరలివచ్చిన భక్తులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య మంచులింగాన్ని దర్శించుకునేందుకు బయలుదేరారు. ఈ సందర్భంగా ప్రభు త్వం, భారత సైన్యం కల్పించిన సౌక ర్యాలు, భద్రతపై యాత్రికులు పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గతంతో పోలిస్తే ఈ ఏడాది ఏర్పా ట్లు చాలా అద్భుతంగా ఉన్నాయని భక్తులు ప్రశంసిస్తున్నారు. ముఖ్యంగా, భారత సైన్యం తమకు పూర్తి భద్రతా భరోసా కల్పిస్తోందని, వారి అండతోనే తాము నిర్భయంగా యాత్ర చేయగలుగుతున్నామని పలువురు యాత్రికులు తెలిపారు. ఒకప్పుడు ఉగ్రదాడుల భయంతో తక్కువ మంది వచ్చేవారని, కానీ ఇప్పుడు ప్రభు త్వం కల్పించిన భద్రతతో పెద్ద సంఖ్యలో యాత్రకువ స్తున్నామనిఆనందం వ్యక్తం చేశారు.

## హ్యామ్ రోడ్లు త్వరలోనే

### టెండర్లకు పిలుపు: మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్, జులై 3:** హ్యామ్ రోడ్లను ఫైనల్ చేశామని.. త్వరలోనే టెండర్లు పిలుస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఈరోజు (గురువారం) ఎర్రమంజిల్‌లోని ఆర్ అండ్ బీ కార్యాలయంలో హ్యామ్ రోడ్ల ప్యాకేజీపై మంత్రి సమీక్ష నిర్వహించారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. హ్యామ్ రోడ్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి ఆగస్టు నెలాఖరు వరకు అగ్రిమెంట్ పూర్తి చేస్తామన్నారు. సెప్టెంబర్‌లో పనులు మొదలు పెడతామని వెల్లడించారు. హ్యామ్ రోడ్లతో రాష్ట్ర రూపు రేఖలే మారిపోతాయని తెలిపారు.సమావేశంలో నేతలకు దిశానిర్దేశం చేయనున్నట్టు తెలుస్తోంది. పీఏసీ భేటీ అనంతరం జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమంలో ఖర్గే పాల్గొంటారని పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ వెల్లడించారు. ఇక.. కార్యకర్తల ఓపెన్ ఎనిమిది రాష్ట్రాల్లో హ్యామ్ మోడలల్లో రోడ్ల నిర్మాణం జరుగుతోందని మంత్రి చెప్పారు.గత ప్రభుత్వం 42 బ్రిడ్జ్‌లను అప్రూవల్ లేక వదిలేసిందన్నారు. ఆర్ అండ్ బీలో ఎలాంటి వివాదాలు లేకుండా పోస్టింగ్స్, ప్రమోషన్స్ ఇచ్చామని.. గత ప్రభుత్వం కనీసం ఏఈలను కూడా రిక్రూట్ చేయలేదని విమర్శించారు. రోడ్లు వేసేది ప్రజల కోసమని.. తమకు పేరు కోసం కాదన్నారు. మూడున్నరేళ్లలో ఆర్అండ్‌బీ ద్వారా 12 వేల కిలోమీటర్ల రోడ్లు పూర్తి చేస్తామని ప్రకటించారు. రోడ్డు ప్రమాదాల మృతుల సంఖ్య తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువ ఉందన్నారు.కేంద్ర మంత్రి గడ్కరీ ఆన్ గోయింగ్ పనులకు రూ.300 కోట్లు విడుదల చేశారన్నారు. ఈ నెలలో గడ్కరీ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కలుస్తామని.. ఆర్ఆర్ఆర్‌కు అనుమతులు తెచ్చుకుంటామన్నా రు. ఆర్ఆర్ఆర్ మూడేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. కేసీఆర్ ఆర్ అండ్ బీని వదిలేశారని మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలు చేశారు. ఈ సమీక్షలో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంత రావు,ఈఎన్సీటీ జయ భారతి, సీఈలు మోహన్ నాయక్, లక్ష్మణ్, రాజేశ్వర్ రెడ్డి పలువురు ఎస్ఈలు, ఈ.ఈ, ఏ.ఈ తదితరులు ఉన్నారు.



# గోశాల లో మూగజీవాల ఆర్తనాదాలు

- అక్రమ వ్యాపారానికి అడ్డగా గోశాల ?
- గోశాలలో గోవుల పరిస్థితి వర్ణనాతీతం





**సుల్తానాబాద్, జులై 3**
మండల కేంద్రంలోని గోశాలలో గోవుల పరిస్థితి వరుణతీతంగా ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గోశాల పేరుతో కొనసాగిస్తున్న నిర్వహణలో గోవులకు సరైన సంరక్షణ లేక ఎండలో ఎండుతూ, వానలో తడుస్తూ, చలికి వణుకుతూ, జీవిస్తున్నాయని సరియైన నిర్వహణ లేక తపిస్తున్నాయని మనసున్న మహారాజులు నిత్యం గాసం అందిస్తూ పలువురు వివిధ శుభకార్యాలను పురస్కరించుకొని గాసానికి సంబంధించిన డబ్బులను అందించిన నిర్వహణ లోపంతో మృతి వాత పడుతున్నాయని గో ప్రియులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనేక సందర్భాలలో పట్టుబడిన ఆవులు, ఎడ్లు, బర్రె లను, గోశాలకు తరలించి పరిరక్షించాలని వాటికి సంబంధించిన సంరక్షణ బాధ్యతను చేపట్టిన వారికి సూచించిన వారు పెడచెవిన పెడుతూ నిర్లక్ష్యం చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇటీవల చోటు చేసుకున్న పరిణామాలలో కోనారావుపేట గ్రామానికి చెందిన పదిమంది రైతుల ఎద్దులు 17 తాండూరు పోలీసులు అదుపులోకి తీసుకొని సుల్తానాబాద్ గోషాల కు తరలిస్తే తాము వాటికి సంబంధించిన కోర్టు నుండి రిలీజ్ ఆర్డర్ ను తీసుకువచ్చామని కోర్టు ఆర్డర్ ను గోశాల యాజమాన్యం ధిక్కరించడంతో గురువారం తాండూరు పోలీసులు గోశాలకు వెళ్లి నోటీసులు వేయగా వార్త కవరేజ్ కోసం వెళ్లిన పాత్రికేయులకు ఒక గోవు సిమెంట్ ఇటుకల క్రింద ఇరుక్కొని చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న సంఘటన కళ్ళముందే కదలాడింది. వెంటనే సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్ కు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకొని ఎస్సై సహాయక చర్యలు చేపట్టడంతో గోవు ప్రాణం పోసుకుంది. గోశాలలో గోవులకు కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. గడ్డి, త్రాగునీటి సౌకర్యం చూసేవారే గోశాలలో కరువయ్యారు. గోశాలలో పరిశుభ్రత అనేది కనబడటం లేదని రొచ్చు లో జీవిస్తూ నానా నరకయాతన అనుభవిస్తున్న గోశాల ను వెంటనే ఎత్తివేయాలని రైతులతోపాటు పలువురు ప్రజలు గో సంరక్షకులు, భక్తులు జిల్లా కలెక్టర్ ను వేడుకుంటున్నారు. తమకు న్యాయం చేయాలని వేడుకున్న రైతులు గోశాలలో ఉన్న తమ గోవులను తమకు ఇప్పించి న్యాయం చేయాలని రైతులు వేడుకుంటున్నారు జూలపల్లి మండలం కోనరావుపేట గ్రామానికి చెందిన రైతులు పదిమంది వ్యవసాయ పనులు ప్రారంభం కావడంతో వ్యవసాయ పనులతో పాటు దుక్కి దున్నేందుకు ఎడ్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వివిధ వ్యవసాయ పనుల నిమిత్తం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మార్కెట్ నుండి జూన్ మూడవ తేదీ నా ఎనిమిది లక్షల 50వేల రూపాయల విలువ చేసే 17 ఎడ్లను కొనుగోలు చేసి తమ గ్రామానికి తీసుకువస్తుండగా ఐబి తాండూర్ చెక్ పోస్ట్ వద్ద స్థానిక పోలీసులు తమ వ్యాను అదుపులోకి తీసుకొని సుల్తానాబాద్ గోశాలకు తరలించారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము న్యాయబద్ధంగా కొనుగోలు చేసుకుని వ్యవసాయ పనులకు తీసుకు వస్తున్నామని అంగడిలో కొనుగోలు చేసిన రసీదులను తీసుకొని బెల్లంపల్లి కోర్టు నుండి రిలీజ్ ఆర్డర్ తీసుకొని గోశాలకు వెళితే గోశాలలో తమకు సంబంధించిన 17 ఎడ్లు లో 9 ఎడ్లు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు అందులో 8 ఎద్దులు మాత్రమే ఉన్నాయని రైతులు వాపోయారు గోశాల నిర్వాహకులు ను సంప్రదించగా తాను అందుబాటులో లేదని పేర్కొన్నారు. గత నెల రోజుల నుండి తిండి తిప్పలు లేకుండా ఎడ్ల కోసం తిరుగుతున్న గోశాల యజమాని తమ ఎద్దులను అప్పగించక తీవ్ర ఇబ్బందులు పెడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. గోశాల యజమాని ఎడ్లను నెలరోజులు సంరక్షించానని తనకు పారితోషికం ఇవ్వాలని తెలపడంతో ఒక లక్ష 19 వేల రూపాయలు 17 ఎడ్ల కోసం డిడి రూపంలో అకౌంట్లో వేసామని సంబంధిత పత్రాలను చూపారు. అయినా యజమాని తమ ఎద్దులను ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నాడని గోశాల పేరుతో చేస్తున్న అవినీతిపై విచారణ జరిపించి గోశాల ను ఎత్తివేసి యజమానిపై చర్యలు తీసుకోవాలని రైతులు తిరుపతి, సింగిరెడ్డి రాజిరెడ్డి, దోచుకుంట్ల రాజేశ్వర్రెడ్డి, మల్లారపు దుర్గయ్య, కాంపల్లి అంజయ్య, కాంపల్లి కరణ్, మల్లారపు మల్లేష్, జిల్లా కలెక్టర్ ను పోలీస్ ఉన్న అధికారులను వేడుకుంటున్నారు.

## ఏఐటీయూసీ ముఖ్య కార్యకర్తల సమావేశం




**గోదావరిఖని,జూలై 3,**
గోదావరిఖని పట్టణ పరిధి భాస్కరరావు భవన్ లో గురువారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ ఒరిస్సా రాష్ట్రంలోని నైని బ్లాక్ కు సింగరేణి కార్మికులను, ఉద్యోగులను బలవంతంగా పంపడం సరైంది కాదని గుర్తింపు సంఘం ఏఐటియుసి తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆయన అన్నారు. ఒరిస్సా లోని నైని బ్లాకు కు పంపడం వల్ల కార్మికులు భాష, కుటుంబాన్ని షిఫ్ట్ చేయడం తదితర ఇబ్బందులకు గురవుతారని ఆయన తెలిపారు. కార్మికులు వెళ్లేందుకు ఇష్టపడితే యాజమాన్యం సర్కులర్ జారీ చేయాలన్నారు. లేనియెడల ఒరిస్సా రాష్ట్రంలో నోటిఫికేషన్ ద్వారా అక్కడివారిని తీసుకోవాలని సూచించారు. క్లారికల్ విభాగంలో 365 కాళీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసిందని, వెంటనే మెరిట్ ఆధారంగా వాటిని భర్తీ చేయాలని ఆయన కోరారు. యాక్టింగ్ క్లర్క్ లు కూడా రెగ్యులరైజ్ చేయాలని, వారు కోర్టుకు వెళ్లారని దానిని యజమాన్యం కోర్టు కేసును వేకెట్ చేయించి కాలీలా ఆధారంగా నిబంధన ప్రకారం తీసుకోవాలని ఆయన అన్నారు. కార్మికులకు కొన్ని సంఘాలు తప్పుదోవ పట్టిస్తున్నాయని వాటిని పట్టించుకోవద్దని ఏఐటీయూసీ కార్మికులకు చెప్పిందే చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఏఐటియుసి గెలిచిన తర్వాత అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకోవాలని యాజమాన్యం కు సూచించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డీ ఎల్లగౌడ్, కవంపల్లి స్వామి, ఆరెల్లిపోషం ,సోహెల్, మల్లేష్ ,శ్రావణ్ కుమార్ ,రవికుమార్, శంకర్, రామస్వామి, జగన్ ,జైపాల్, రెడ్డి పాల్గొన్నారు.


## ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

- పెద్దపల్లి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్



**గోదావరిఖని,జులై3,**
రామగుండం నియోజకవర్గ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని చందర్ అమ్మవారిని వేడుకున్నారు. వారాహి నవరాత్రుల సందర్భంగా గురువారం రామగుండం చందర్ నివాసంలో వారాహి హెూమం నిర్వహించారు. అమ్మవారి ఆశీర్వాదం ప్రజలందరిపై ఉండాలని ప్రతి ఒక్కరిని చల్లగా చూడాలని మొక్కుకున్నారు.

## అమ్మవారి ఆలయంలో శుభ్రత కార్యక్రమం



**గోదావరిఖని,జూలై3,**
గోదావరిఖని పట్టణ పరిధి ఎన్ టి పి సి తెలంగాణ పవర్ ప్లాంట్ వద్ద పోచమ్మ ఆలయం ఆవరణలో గురువారం ఎన్టిపిసి మండల శాఖ బిజెపి నాయకులు పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రామగుండం ఇన్చార్జ్ కందుల సంధ్యారాణి పాల్గొని గుడి శుభ్రం చేశారు. అనంతరం సంధ్యారాణి మాట్లాడుతూ ఆధ్యాత్మికతకు ప్రత్యేకగా నిలిచే దేవాలయాలు శుభ్రంగా ఉండటం సమాజానికి మంచి మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు. ప్రజల విశ్వాసానికి కేంద్రంగా ఉండే ఇలాంటి ప్రదేశాల శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి బిజెపి మండల అధ్యక్షులు సతీష్, యూనియన్ నాయకుడు కుమారస్వామి, సిలువేరు అంజి, సంజీవ్, చిరంజీవి, శ్రీకాంత్, సంపత్, సంతోష్, దేవేందర్, అంజయ్య, లింగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి: తపస్



**చేగుంట జూలై 3 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండలంలోని వివిధ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడి ని నియమించాలని, నగదు రహిత ఆరోగ్య పథకాన్ని అమలు చేయాలని, జీవో 317 బాధితులందరికీ న్యాయం చేయాలని, పెండింగ్ లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని, పి ఆర్ సి ని ప్రకటించి వెంటనే అమలు చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని, సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు సమ్మె కాలపు వేతనాన్ని వెంటనే చెల్లించాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 కింద వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ చేగుంట మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రావుల వెంకటేష్, తంగెళ్లపల్లి కృష్ణమూర్తి,జిల్లా ఉపాధ్యక్షురాలు రేఖ,మండల ఉపాధ్యక్షులు మధునాల శ్రీనివాస్,సంగీత, అమరేశ్వరి, మండల కమిటీ సభ్యులు,రాధా, సరస్వతి, సునీత, మంజులత, సంధ్యారాణి, వీణ, సలీం, బంగారయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## మెదక్ ఎంపీని రఘునందన్ రావుని పరామర్శించిన బిజెపి నాయకులు.



**చేగుంట జులై 3 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండలం బిజెపి నాయకులు మాజీ ఎంపీపీ కర్ణ పాండు, చేగుంట టౌన్ ప్రెసిడెంట్ బిజెపి నాయకులు సాయి ప్రసాద్, చేగుంట మండలం బిజెపి ప్రధాన కార్యదర్శి సంతోష్ రెడ్డి ఈ రోజున పరామర్శించడం జరిగింది. ఆయనకు వారం రోజులక్రితం కుడి కాలుకు శస్త్ర చికిత్స చేయడం జరిగింది.యశోద ఆసుపత్రిలో. అన్న త్వరగా కోలుకోవాలని మేమందరముదేవుడినిప్రార్థిస్తున్నాము అన్నారు.

## పల్లె దవాఖానాలో ప్రతిమ వారి సేవలు



**కరీంనగర్, రామడుగు, జూలై 3:**
మండలంలోని దేశ రాజ్ పల్లి గ్రామ పల్లె దవాఖానలో ప్రతిమ ఆస్పత్రి వైద్యులు ప్రతి రోజు పరీక్షలు నిర్వహిస్తారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జవ్వాజి హరీష్ తెలిపారు.ఈ మేరకు గురువారం గ్రామ మాజీ సర్పంచ్ కోల రమేష్, బొమ్మర వేని తిరుపతి శుభారంభం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద వాడికి వైద్యం అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో దేశ రాజుపల్లి కి అవకాశం కల్పించిందన్నారు .ఇందులో గైనకాలజిస్ట్,అర్తో పెడిక్,జనరల్ ఫిజీషయన్ తో పాటు ఆస్పత్రి ప్రొఫెసర్స్ నిత్యం అందుబాటులో ఉంటారని తెలిపారు.ఈ సేవలు చుట్టూ గ్రామాల వారు పొందవచ్చని తెలిపారు.అనంతరం ముఖ్య మంత్రి తో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్,ఎమ్మెల్యే మేడి పల్లి సత్యంతోఉన్నఫ్లెక్సీకివారు క్షీరాభిషేఖం చేశారు.

## జర్నలిస్ట్ ల సమస్యలను తీర్చుదాం




**ప్రభుత్వ అభ్యున్నతి చాటుదాం..!**
**పథకాలను ప్రజలకు చేర్చేది జర్నలిజం..!**
**ప్రజల్లో ముఖ్య మంత్రి పరువు నిలిపేది జర్నలిజం...!**
**పార్టీపై ప్రజల అభిమానాన్ని చుర గొల్పేది జర్నలిజం..!**
**అధికారుల పనితీరును ప్రభుత్వం ద్రుష్టి కి తెచ్చేది జర్నలిజం...!**
**అటువంటి జర్నలిజం నీడ కోసం...!**
**పిల్లల భవిష్యత్ కోసం...!**
**మూడు పూటల ముద్దకోసం...**
**ప్రభుత్వం దగ్గర చేయి చాచాలా..!?**
**జడ్ పిటిసి నుండి ముఖ్యమంత్రిని చేసింది జర్నలిజం...!**
**మీకృషిని పట్టుదలను ప్రజల్లోక చేర్చింది జర్నలిజం..!**
**అది మరవకు మిత్రమా...! మా అవసరాలు తీర్చుమా..!**
**ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు గా డాక్టర్ మురహరి బుద్దారం 9441739988.**

**స్టేట్ బ్యూరో: జులై.3, మెదక్ టుడే న్యూస్:**
జర్నలిజం లేనిది ఏ అంశం జగమెరుగలేదు..! ఆనాటి పరిస్థితి అలా ఉంటే ఈ నాడు జగమంతా జర్నలిజమే అనే స్థాయిలో పార్టీలు సైతం సోషల్ మీడియా అనే ఒక విభాగం ఏర్పాటు చేశాయంటే అర్థం చేసుకోవచ్చు. జర్నలిజం పవర్ ఏమిటో..! అటువంటి జర్నలిస్ట్ నేడు నీడ కోసం.. అదికూడా కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రయత్నం చేయటం.. అనుకోవటానికే అసహ్యంగా ఉంది. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీని బొందపెడతాం అన్నోళ్లను బొందపెట్టింది... జర్నలిజం. ఎందుకంటే కార్పొరేట్ ఛానెల్స్, పత్రికలు అమ్ముడు పోతే చిన్న పెద్ద తేడా లేకుండా అనేకమంది చిన్న పత్రికల, సోషల్ మీడియా జర్నలిస్ట్ లు ఎప్పటి కప్పుడు కాంగ్రెస్ పార్టీ పని విధానంపై చేసిన కృషి అంతా ఇంతాకాదు. అటువంటి జర్నలిస్ట్ గత ప్రభుత్వం మొండి చేయి చూపుతూ ఒంటె పెదవి నక్క ఆశించినట్టుగా పదేండ్లు పూట గడుపుకొని చివరి దశలో ఆశ చూపి అట్టర్ ఫ్లాప్ చేసి జర్నలిస్ట్ ల మధ్య చిచ్చు బెట్టి మళ్ళీ ప్రభుత్వం ఏర్పాటు చేసుకుందామని ఆశిస్తే జర్నలిజం తన బ్రహ్మస్త్రం వదిలితే కొట్టుమిట్టాడుకున్న పరిస్థితి ఆ పార్టీకి అనుభవం. అది దృష్టిలో ఉంచుకొని మన ప్రభుత్వం ఖచ్చితంగా జర్నలిస్ట్ లకు ఇండ్ల స్థలాలు, డబల్ బెడ్రూమ్ ఇండ్లు, హెల్త్ కార్డులు, రైల్వే పసుల రాయితీలు, వృద్ధ జర్నలిస్ట్ లకు పెన్షన్స్,పిల్లల చదువులకు అన్ని పాఠశాలలో రాయితీలు, అన్ని ఆసుపత్రుల్లో వైద్యం వంటివి ఇవ్వాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో అందజేయాలని అన్నారు. ఎద్దు ఏడ్చిన సేద్యం.. అసహనం చూపిన జర్నలిజంతో పెట్టుకున్నోడు బాగుపడ్డ చరిత్ర లేదు. కావున జర్నలిస్ట్ ల సామాన్య అవసరాలను ఖచ్చితంగా మన ప్రభుత్వం తీర్చాలని గత 11రోజులుగా టిడబ్ల్యు జే ఎఫ్ ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలను వెంటనే నిలిపివేసేలా సహకరించాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని మరియు జిల్లా మంత్రులు జూపల్లి, వాకిటి శ్రీహరి లను ఎమ్మెల్యేలను సహకారం చేయాలని నాన్ అక్రెడిటేషన్ జర్నలిస్ట్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు గా కాంగ్రెస్ పార్టీ ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు గా డాక్టర్ మురహరి బుద్దారం కోరడమైనది. ఈ కార్యక్రమం లో వాకిట అశోక్, గోపాల్, బండి విజయ్, నాజా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బుద్దారం రవి కుమార్, రాఘవేంద్ర, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల భార్యలను అరెస్టు చేసిన పోలీసులు



**కర్నూల్** రాయచోటిలో ఉగ్రవాదుల స్థావరాల విషయంలో దర్యాప్తు ముమ్మరం చేసినట్లు కర్నూల్ డీఐజీ కోయ ప్రవీణ్ తెలిపారు. మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్‌లు అబూబకర్ సిద్ధిఖీ, మహ్మద్ అలీని ఇటీవల తమిళనాడు ఇంటెలిజెన్స్ బ్యూరో పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో స్థానిక పోలీసులు సైతం ఈ విషయంపై విచారణ చేపట్టారు. కేసు సంబంధించిన వివరాలను పోలీస్ అధికారులతో కలిసి డీఐజీ వివరించారు. సిద్ధిఖీ, మహ్మద్ అలీ ఉమ్మా ఉగ్రవాదులని.. ఇద్దరు దేశంలోని మూడు నగరాల్లో పేలుళ్లకు కుట్ర పన్నినట్లుగా చెప్పారు. ఉగ్రవాదులకు సహకరిస్తున్న వారిపై విచారణ జరుపుతున్నామన్నారు. దాదాపు 50 ఐఈడీలు తయారు చేసే సామగ్రి, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఐసిస్, అల్ ఉమ్మా ఒకే రకమైన భావజాలం కలిగి ఉంటాయని.. అల్ ఉమ్మా దక్షిణ భారత్‌లో పెద్ద ఉగ్రవాద సంస్థగా తెలిపారు. తమిళనాడు ఇచ్చినట్లుగా విచారణలో నిర్ధారణ కాలేదన్నారు. పేలుడు సామగ్రి ఎక్కడి నుంచి.. నిందితులు 20 సంవత్సరాలయినా చట్టం నుంచి తప్పించుకోలేరన్న దానికి ఇదే నిదర్శనమన్నారు. ఈ కేసులో పేలుడు పదార్థాల గురించి ఉగ్రవాదుల కుటుంబీకులకు తెలుసా లేదా? అన్నదాంట్లో అనుమానాస్పదంగా ఉందన్నారు. ఉగ్రవాదులు ఇద్దరు సాంకేతిక నిపుణులన్నారు. రాయచోటిలో స్థిరపడిన తర్వాత 2013లో బెంగళూరులోని మల్లేశ్వరంలో జరిగిన పేలుళ్లలో వీరి ప్రమేయం ఈ ఉగ్రవాదుల ప్రమేయం ఉందని డీఐజీ పేర్కొన్నారు.నిందితుల నుంచి పేలుడు పదార్థాలతో పాటు ఫ్యూయల్ ఆయిల్ కలిపిన అమ్మోనియం నైట్రేట్, గన్ పౌడర్‌తో పాటు దేశంలోని మూడు ప్రధాన నగరాలు, రైల్వే నెట్‌వర్క్‌ల మ్యాప్స్ దొరికిందని చెప్పారు. ఇటీవల రాయచోటిలో ఉగ్రవాదులు అబూబకర్ సిద్ధిఖీ, మహ్మద్ అలీని తమిళనాడు పోలీసులు ఇద్దరు దేశంలోని మూడు నగరాల్లో పేలుళ్లకు కుట్ర పన్నినట్లుగా చెప్పారు. ఉగ్రవాదులకు సహకరిస్తున్న వారిపై విచారణ జరుపుతున్నామన్నారు. ఐసిస్, అల్ ఉమ్మా ఒకే రకమైన భావజాలం కలిగి ఉంటాయని.. అల్ ఉమ్మా దక్షిణ భారత్‌లో పెద్ద ఉగ్రవాద సంస్థగా వివరాల ఆధారంగానే దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు చెప్పారుఅరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో స్థానిక పోలీసులు సైతం విచారణ చేపట్టి కుటుంబీకులపై కేసు నమోదు చేశారు. అబూబకర్ సిద్ధిఖీ భార్య షేక్ సైరాభాను, మహ్మద్ అలీ భార్య షేక్ షమీమ్‌పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో వారిని కడప కేంద్ర కారాగారానికి తరలించారు. అయితే, ఉగ్రవాదులు మారు పేర్లతో స్థానికంగా కొన్ని సంవత్సరాలుగా చీరల వ్యాపారం జరుపుతూ రహస్య జీవితం కొనసాగిస్తున్నారు. అబూబకర్ సిద్ధిఖీ రాయచోటికి చెందిన మహిళను.. మహమ్మద్ అలీ సుండుపల్లికు చెందిన మహిళను వివాహం చేసుకున్నారు.

## కేంద్ర మంత్రిని కలిసిన సింగరేణి అధికారులు



**గోదావరిఖని,జూలై 3,**
:సింగరేణి అధికారులకు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలతో సమానంగా వేతనాలు చెల్లించాలని, గురువారం హైదరాబాదులోని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని, కేంద్ర బొగ్గు సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబే ను కలిసి అఖిలభారత బొగ్గు గనుల అధికారుల సంఘం తరఫున వినతిపత్రం అందజేశారు. అనంతరం సింగరేణి అధికారులు మాట్లాడుతూ సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న అధికారులకు వ్యత్యాసాలను వివరించి సింగరేణి అధికారుల వేతనాల్లో తేడాలను మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో డి.సాహూ జనరల్ సెక్రెటరీ, అపెక్స్ సిఐఎల్, లక్ష్మీపతి గౌడ్ ఎస్ సి సి ఎల్ బ్రాంచ్ ప్రెసిడెంట్, కే వెంకటేశ్వర్ రెడ్డి, ఏరియా ప్రెసిడెంట్ హరిప్రసాద్, ఏరియా సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖని లో స్పెషల్ డ్రైవ్



**గోదావరిఖని,జులై3,**
రామగుండం కమిషనరేట్ పరిధి గోదావరిఖని మునిసిపల్ టీ జంక్షన్ వద్ద గురువారం ఏసిపి సిహెచ్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. వాహనాలకు సౌండ్ పొల్యూషన్, ఫోర్ వీలర్ వెహికల్స్, సీట్ బెల్ట్ తప్పనిసరి పెట్టుకోవడం, వాహనానికి సంబంధించిన పత్రవలు కలిగి ఉండాలని తెలిపారు. వాహనాలు వేగంగా డ్రైవ్ చేయరాదని, నెంబర్ లేకుండా వాహనం నడపరాదని అన్నారు, టూవీలర్ వాహనాలు శబ్ద కాలుష్యానికి సంబంధించిన సైలెన్సర్లతో రామగుండం ట్రాఫిక్ పోలీస్ ఒక స్టాపర్ను తయారు చేయడం పట్టణంలో శబ్దం చేసుకుంటూ వాహనం నడప రాదని, మైనర్లకు వాహనం ఇవ్వరాదని, సూచించారు. ఈ కార్యక్రమంలో రామగుండం ట్రాఫిక్ సిఐ బి.రాజేశ్వరరావు, పెద్దపల్లి ట్రాఫిక్ సిఐ అనిల్, మంచిర్యాల ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ, ఎస్ఐలు హరిశేఖర్,ట్రాఫిక్‌పోలీస్, సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి



**చిక్కడపల్లి, జూలై 3 :** అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేసి నిర్ణీత కాలంలో ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గంలోని గాంధీనగర్ డివిజన్ అరుంధతి నగర్ బస్తీలో కొనసాగుతున్న కచ్చామోరీ (స్ట్రాం ) వాటర్ పనులను గురువారం ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహ, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలు ఇబ్బంది పడకుండా పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాల ప్రజలకు వరద ముప్పు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. దీనిపై అధికారులు కూడా ఆదేశించడం జరిగిందని తెలిపారు. భారత రాష్ట్ర సమితి రాష్ట్ర యువ నాయకులు ముఠా జై సింహ, గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు ముడారపు రాకేష్ కుమార్, ముచకుర్తి ప్రభాకర్, పాశం రవి, జివై గిరి, ఎస్ టి ప్రేమ, దేవయ్య, పి రాజకుమార్, ఈ విటల్, బి.కిరణ్ కుమార్, సంతోష్, చందు, టింకు, రచ్చ నరేష్, పాండు, బస్తి అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, సుజాత, ఇంజనీరింగ్ సెక్షన్ డిఈ గీత, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీకల్యాణ
## వేంకటేశ్వరస్వామి పార్వేట ఉత్సవం



**తిరుపతి:** తిరుపతి శ్రీనివాసమంగాపురం శ్రీవారి మెట్టు సమీపంలో ఉన్న శ్రీకల్యాణవేంకటేశ్వరస్వామి పార్వేట ఉత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆలయం నుంచి ఉత్సవమూర్తుల ఊరేగింపు ప్రారంభమై శ్రీవారిమెట్టు సమీపంలోని పార్వేట మండపానికి చేరుకుంది. అక్కడ క్షేమతలిగ నివేదన చేసి పార్వేట ఉత్సవం నిర్వహించారు. ఇందులో దుష్టశిక్షణ కోసం స్వామివారు మూడు సార్లు బల్లెంను ప్రయోగించారు. ఆస్థానం అనంతరం సాయంత్రానికి స్వామివారి ఉత్సవమూర్తులను తిరిగి ఆలయానికి తీసుకువస్తారు . ఈ సందర్భంగా టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో కళాకారులు భక్తి సంకీర్తనలు ఆలపించారు. భజన బృందాలు భజనలు, కోలాటాలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డిప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏపీవో గోపినాథ్, తదితర అధికారులు, శ్రీవారి సేవకులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# బోనాలకు వేళాయే



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక వైభవానికి ప్రతీక అయిన ఆషాఢ బోనాలు, నగరంలోని ఐటీ కారిడార్‌ను కూడా భక్తి పారవశ్యంలో ముంచెత్తనున్నాయి. తెలంగాణ సమాజానికి, సంప్రదాయాలకు ఆధునికతను జోడిస్తూ.. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీహబ్ వేదికగా తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ (టీటా) బోనాలు 2025 పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర సంస్కృతిని అంతర్జాతీయ వేదికపై నిలబెట్టడానికి టీటా చేస్తున్న కృషికి నిదర్శనంగా నిలుస్తోంది. ఈ ఏడాది ఐటీ బోనాల వేడుకలను జూలై 6న, ఆషాఢ మాసం రెండో ఆదివారం నిర్వహించనున్నారు. ఈ వేడుకలో దాదాపు 21 ఐటీ కంపెనీలకు చెందిన ఉద్యోగులు పాల్గొననున్నారు. అంటే 1500 మంది ఈ వేడుకల్లో పాల్గొంటారు. ఈసారి తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ భాగస్వామ్యంలో ఈ వేడుకలు జరగడం విశేషం. టీటా గ్లోబల్ అధ్యక్షుడు సందీప్ కుమార్ మక్తాలా, భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణకు సంస్కృతి పరిరక్షణలో అందిస్తున్న నిరంతర మద్దతుకు కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో ఐటీ బోనాల్లో పాల్గొన్న అనుభవాలను గుర్తు చేసుకున్న మంత్రి శ్రీధర్ బాబు, వాతావరణంలో సంప్రదాయాన్ని నిలిపే ఈ వేడుకలు ఎంతో గొప్పవని, టీటా ద్వారా ఈ సంస్కృతి ఆధారిత కదలిక ఐటీ కారిడార్‌లో నిలబెట్టడం అభినందనీయమని ప్రశంసించారు. ఇది సాంస్కృతిక వారసత్వాన్ని ఆధునిక జీవనశైలితో సమ్మిళితం చేసే ఒక అద్భుతమైన ప్రయత్నం.

## రెగ్యులర్‌గా పాఠశాలకు వెళ్తున్న



**ధర్మారం, జులై 3 :** ప్రతీరోజు పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరవుతున్న విద్యార్థులకు ప్రోత్సాహంగా నజరానా అందజేసి ఆదర్శంగా నిలిచారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం కటికనపల్లి ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ ఎన్ మోతీలాల్ నాయక్, సదరు విద్యార్థులకు వారి ఇండ్లకు వెళ్లి తల్లిదండ్రుల సమక్షంలో అట్టి ప్రోత్సాహక సొమ్మును అందజేసి హెడ్మాస్టర్ వారిని అభినందించారు. వివరాల ప్రకారం.. మూడో తరగతి విద్యార్థిని పీ స్వస్తిక, ఐదో తరగతి విద్యార్థి ఎం చరణ్ పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరవుతున్నారు. ఇంటి నుండి పాఠశాల కు దూరం ఉన్నప్పటికీ క్రమశిక్షణతో హాజరై తరగతిలో సైతం చదువులో మంచి ప్రతిభను కనభరుస్తున్నారు. ఈ విద్యార్థులు మిగతా విద్యార్థుల కంటే ఎంతో ఆదర్శంగా ఉన్నారు. క్రమం తప్పకుండా పాఠశాలకు రావడంతో పాటు చదువులో మంచి ప్రతిభను సదరు విద్యార్థులు కనబరచడంతో వారికి ప్రోత్సాహకరంగా ఒక్కొక్కరికి రూ. 2వేలు ఆర్థిక సహాయం అందించాలని పాఠశాల హెడ్మాస్టర్ మోతీలాల్ నాయక్ సంకల్పించారు. దీంతో గురువారం సదరు హెడ్మాస్టర్ ఇద్దరు విద్యార్థులకు చెరో రూ. 2 వేల చొప్పున రూ. 4వేల ఆర్థిక సాయాన్ని వారి ఇండ్లకు వెళ్లి తల్లిదండ్రుల సమక్షంలో అందజేశారు. విద్యార్థులను పాఠశాలకు క్రమం తప్పకుండా పంపుతున్న విద్యార్థుల తల్లిదండ్రులను ఆయన అభినందించారు.

## కోరుట్ల ప్రభుత్వ పాఠశాలలో గోరింటాకు వేడుకలు



**కోరుట్ల, జూలై 3 :** కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం ఆషాఢ మాసాన్ని పురస్కరించుకోని గోరింటాకు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చేతులకు గోరింటాకు పెట్టుకుని విద్యార్థినిలు, ఉపాధ్యాయురాళ్లు సందడి చేశారు. ఈ మేరకు ఆషాఢ మాసంలో గోరింటాకు విశిష్టతను విద్యార్థులకు ఉపాధ్యాయులువివరించారు. ఆషాఢమాసంలో ప్రతీ ఏటా ఈ సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాళు ,, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# రిపోర్టులు కావాలంటే ఫొటో తీసుకోవాల్సిందే
# సీఎం ఇలాఖాలో ఇదీ దవాఖాన పరిస్థితి



**కొడంగల్, జూలై 3:** సీఎం రేవంత్ రెడ్డి ఇలాఖాలోని ప్రభుత్వ దవాఖానల్లో పూర్తిస్థాయి సౌకర్యాలు లేక రోగులు ఇబ్బంది పడుతున్నారు. కొడంగల్‌లోని 50 పడకల హాస్పిటల్ నుంచి నుంచి 220 పడకల దవాఖానగా అప్‌గ్రేడ్ అయినప్పటికీ పూర్తి సౌకర్యాలు అందుబాటులో ఉండటం లేదని రోగులు వాపోతున్నారు. తాజాగా ప్రింటర్ చెడిపోవడంతో రక్తం నమూనాలకు సంబంధించిన రిపోర్టులు తీసుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాలుగైదు రోజులుగా హాస్పిటల్‌లోని సిస్టం ప్రింటర్‌ను మరమ్మతులు చేస్తుండటంతో హాస్పిటల్ సిబ్బంది చేతిరాతతో రోగులకు రిపోర్టులు అందిస్తున్నట్లు తెలిపారు. రక్త నమూనాకు సంబంధించిన రిపోర్టులు కావాలంటే కంప్యూటర్ తెరపై ఉన్న రిపోర్టులను ఫొటో తీసుకోవాల్సిన దుస్థితి తలెత్తుతుందని ఆరోపిస్తున్నారు. పీహెచ్‌సీ దవాఖానను వైద్య విధాన పరిషత్ లో కలపడంతో ఉత్తమమైన వైద్య సేవలు అందుకోవచ్చు అని భావించిన ప్రజలకు నిరాశే మిగులుతుందని పేర్కొంటున్నారు. 50 పడకల దవాఖాన ఉన్నప్పుడే ఇటువంటి పరిస్థితి ఉందంటే 220 పడకల హాస్పిటల్ భవనం పూర్తయితే రోగుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి ప్రింటర్ మరమ్మతులకే చర్యలు తీసుకోవడం లేదని, ఇక పూర్తిస్థాయి వైద్య సేవలు ఏ విధంగా ఉంటాయోనని ఆందోళన వ్యక్తమవుతున్నది. సాధారణంగా రక్త నమూనాలను స్వీకరించిన రిపోర్టులు రోగి ఫోన్‌కు వాట్సాప్ ద్వారా అందిస్తున్నారు. కానీ ప్రస్తుతం అవి కూడా ఫోన్ సమాచారం ఇవ్వడం లేదని చెబుతున్నారు. తద్వారా హాస్పిటల్‌కు చేరుకొని రిపోర్ట్ చూసుకోవాల్సి వస్తుందని రోగులు తెలిపారు. ఈ విషయమై ల్యాబ్ సిబ్బంది వివరణ కోరగా ప్రింటర్ చెడిపోయిన కారణంగా చేతిరాత ద్వారా గత నాలుగు ఐదు రోజులుగా రోగులకు రిపోర్టులు అందిస్తున్నామని తెలిపారు.

## బీసీ రిజర్వేషన్ల తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి



**హైదరాబాద్:** బీసీ రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకూడదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. ప్రధాని వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్తానన్న సీఎం ఇంకా తీసుకెళ్లలేదని విమర్శించారు. జూలై 8 లోపు రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌లోని బీసీ నేతలు రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలన్నారు. బీసీ బిల్లు విషయంపై బీజేపీపై ఒత్తిడి తీసుకురావాలని ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేకి లేఖ రాస్తున్నామని చెప్పారు. ఈ నెల 17న బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు కోసం జాగృతి ఆధ్వర్యంలో చేపట్టనున్న రైల్ రోను విజయంతం చేయాలన్నారు. రైల్ రోకోకు సంబంధించిన పోస్టర్‌ను హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైల్ రోకో కార్యక్రమానికి వివిధ పార్టీల మద్దతు కూడగట్టామన్నారు. బీసీ బిల్లుపై బీజేపీ చొరవ తీసుకోవాలని, ఈ విషయమై ఆ పార్టీ నూతన అధ్యక్షుడు రామచందర్ రావుకు లేఖ రాశామని చెప్పారు. ఆయన చొరవ తీసుకోని బీజేపీ అధ్యక్ష హోదాలో తొలి విజయం నమోదు చేసుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ వస్తున్నారని విమర్శించారు. బీసీలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు ఎలా వెళ్తారని ప్రశ్నించారు. ఖర్గే, రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ బీసీల కోసం పార్లమెంట్‌లో ఎన్నడూ మాట్లాడలేదని మండిపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా బీజేపీపై ఖర్గే ఒత్తిడి తేవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన వివరాలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ పాత లెక్కలే చెబుతున్నారని విమర్శించారు. గ్రామ పంచాయతీల వారీగా కులగణన వివరాలు బయట పెట్టాలన్నారు. జూలై 17న రైల్ రోకో నిర్వహించి తెలంగాణ నుంచి ఢిల్లీ వెళ్లే ప్రతి రైలును ఆపుతామన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు సాధించేందుకు బీజేపీపై ఒత్తిడి తెస్తామని వెల్లడించారు. గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ పార్టీ మెతక వైఖరి కనబరుస్తున్నదని విమర్శించారు. ఏపీ సీఎం చంద్రబాబును ఒక్క మాట కూడా అనలేదని ధ్వజమెత్తారు. కొందరి కాంట్రాక్టుల కోసమే బనకచర్ల ప్రాజెక్టు అంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారని చెప్పారు. రాష్ట్రంలో చంద్రబాబు కోవర్టులు ఉన్నారని చెప్పారని, ఇప్పటికైనా రేవంత్ రెడ్డి బనకచర్లను ఆపాలని గట్టిగా కొట్లాడాలని చెప్పారు.

## ఎవరికీ భయపడేది లేదు నేను వెనుకబడిన వర్గాల ప్రతినిధిని



**హైదరాబాద్:** క్రమశిక్షణ కమిటీ పరిధిలో ఉన్నా తనను రెచ్చగొడుతున్నారని కాంగ్రెస్ నేత కొండా మురళి అన్నారు. పనిచేసే వారిపైనే రాళ్లు విసురుతారని చెప్పారు. నడిచే ఎద్దునే పొడుస్తారన్నారు. 44 ఏండ్లుగా ఇది కొనసాగుతూనే ఉన్నదని తెలిపారు. తాను వెనుకబడిన వర్గాల ప్రతినిధినని, బీసీ కార్డును పట్టుకునే బతుకుతున్నానని వెల్లడించారు. తన సతీమణి, మంత్రి కొండా సురేఖతో కలిసి ఆయన హైదరాబాద్ హైదర్‌గూడలోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో గ్రూప్ రాజకీయ పరిణామాలపై వివరించారు. తాజా పరిణామాలపై 16 పేజీల లేఖ అందించారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను మీనాక్షి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 'నేను వెనుకబడిన వర్గాల ప్రతినిధిని. ఒకరి గురించి నేను కామెంట్ చేయను. నాకు ప్రజాబలం ఉంది. చాలా కేసులకే నేను భయపడలేదు. నాకు భయం లేదని ముందు నుంచీ చెబుతూనే ఉన్నా. నేను బీసీ కార్డు పట్టుకునే బతుకుతున్నా. పేదల సమస్యలు పరిష్కరిస్తాను కాబట్టే జనం నా దగ్గరికి వస్తారు. పనిచేసే వారిపైనే కొందరు రాళ్లు వేస్తారు. నడిచే ఎద్దునే పొడుస్తారు. నేను ఎవరికీ భయపడేది లేదు. నాకు ఎలాంటి గ్రూపు రాజకీయాలతో సంబంధం లేదు. వరంగల్ స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు కాంగ్రెస్ వచ్చేలా చూస్తాం. పార్టీ ఎవరికి టికెట్లు ఇచ్చినా గెలిపించే బాధ్యత తీసుకుంటానని మీనాక్షి నటరాజన్‌తో చెప్పా. మా సేవల్ని పార్టీ ఉపయోగించుకోవాలని కోరాం. పార్టీకీ మీ సేవలు అవసరమని మీనాక్షీ చెప్పారు. కాంగ్రెస్ పార్టీని బతికించడమే నా ఉద్దేశం. రాహుల్ గాంధీని ప్రధాని చేయడం నా లక్ష్యం. రేవంత్‌రెడ్డిని ఇంకో పదేండ్లు ముఖ్యమంత్రిగా చూడాలి. పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్‌కు అండగా నిలుస్తా.' అని మురళి చెప్పారు. తనకు ఇచ్చిన శాఖలకు రాజకీయాలతో సంబంధం లేదు. వరంగల్ స్థానిక సంస్థల న్యాయం చేస్తున్నానని మంత్రి కొండా సురేఖ అన్నారు. తాను నిబంధనల ప్రకారమే పని చేస్తున్నాని చెప్పారు. తన శాఖలో ఉన్న ఫైల్స్ అన్నీ పరిశీలించుకోవచ్చని, మంత్రిగా ఇప్పటివరకు ఎలాంటి తప్పులు చేయలేదని వెల్లడించారు. సుష్మితలో పారేది కొండా మురళి, కొండా సురేఖ రక్తమని, ఆమెకు తమ ఆలోచనలు వంశపారంపర్యంగా రావడంలో తప్పు లేదన్నారు. ఆమె రాజకీయ ఆలోచనలను తప్పు పట్టలేమని తెలిపారు. భవిష్యత్తును ఎలా ప్లాన్ చేసుకోవాలో నిర్ణయించుకునే అధికారం ఆమెకు ఉందని, ఈ విషయంలో పార్టీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూస్తామని చెప్పారు.

# రాష్ట్రంలో పోలీస్ శాఖ మాత్రమే పనిచేస్తున్నది



**నల్లగొండ :** కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో ఒక్క రూపాయి అభివృద్ధి జరగలేదు. కానీ, వందలాది కేసులు పెడుతున్నారు. రాష్ట్రంలో పోలీస్ శాఖ మాత్రమే పని చేస్తుందని ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ఫైర్ అయ్యారు. నల్లగొండ జిల్లా చండూరులో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నించన వారిపై అనేక అక్రమ కేసులు పెడుతుంది. చండూరు మున్సిపల్ చైర్మన్ ఇల్లు కూల్చి వేశారు. ఇలా కేసులు పెట్టి భయపెట్టి ఓట్లు వేయించుకుందాం అనుకుంటున్నారని మండిపడ్డారు. పనులు లేక బీఆర్ఎస్ చేసిన పనులకే కొత్తగా బోర్డులు పెట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కొత్తగా తెచ్చి వేసిన రోడ్డు లేదు. వ్యవసాయరంగం పూర్తిగా నిర్లక్ష్యం అయిందన్నారు. తెలంగాణ వచ్చే నాటికి నల్లగొండ అఖరులో ఉంటే..కెసిఆర్ పాలనలో అగ్రస్థానం లో నిలిచిందని గుర్తు చేశారు. ఎరువులు, విత్తనాల కొరత లేకుండా చేశా. కానీ మళ్లీ కాంగ్రెస్ పాలనలో నకిలీ విత్తనాలు విచ్చలవిడిగా వస్తున్నాయని ఆరోపించారు. నిన్నటి రివ్యూ మీటింగ్ లో వాళ్ల ఎమ్మెల్యేలే అంటున్నారు. ఇదేం సమీక్షా అని. మంత్రులు మాత్రమే మాట్లాడితే మేం ఎందుకు అని ఎమ్మెల్యేలు అనుకుంటున్నారన్నారు. కొంత మంది ప్రజా ప్రతినిధులు పోలీసల నుంచి మామూళ్లు తీసుకోవడం దురదృష్టకరమన్నారు. ఉత్తమ్ నీటి పారుదల, సివిల్ సప్లై శాఖ లపై అవగాహన లేదు. కృష్ణా నదితో పాటు గోదావరి జాలలను సైతం ఆంధ్రకు అప్ప జెపుతున్నారు. సీఎం, మంత్రులు కెసిఆర్‌ను తిట్టడంలోనే పోటీ పడుతున్నారని విమర్శించారు. నల్లగొండ జిల్లాలో బీఆర్ఎస్ నేతలపై, కార్యకర్తలపై అక్రమకేసులు పెడుతున్నారు. ఇలాంటి కేసులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. సమస్యలపై ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో కాంగ్రెస్ దుర్మార్గులకు చెక్ పెట్టాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. ఇవ్వాళ చండూరులో జరుగుతున్న పనులన్నీ బీఆర్ఎస్ సర్కార్ ఇచ్చినవే. మునుగోడు ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు మేము ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తూ పనులు మంజూరు ఇచ్చాము. మునుగోడులో ఇప్పుడు అక్కడక్కడా జరుగుతున్న పనులన్నీ కెసిఆర్ హయాంలోనివేనని స్పష్టం చేశారు. కమీషన్స్ కోసం బిల్లులు ఆపడం కాంగ్రెస్ నేతలకే చెల్లిందన్నారు. మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, కంచర్ల భూపాల్ రెడ్డి, పార్టీ నేతలు పాల్వాయి స్రవంతి, రెగట్టే మల్లికార్జున రెడ్డి, మాజీ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కి స్థలాన్ని కేటాయించొద్దని విద్యార్థి సంఘాల ఆందోళన.




**హనుమకొండ చౌరస్తా, జులై 3:** కాకతీయ యూనివర్సిటీ భూముల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించొద్దని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన ఉద్రిక్తతలకు దారితీసింది. విద్యార్థి సంఘాల నాయకులు రిజిస్ట్రార్ ఛాంబర్ లో బైఠాయించి నిరసన వ్యక్తం చేయడంతో వారని కేయూ పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కాగా, ఇటీవల కేయూ భూములను ఇంటెగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు కేటాయించే విధంగా కేయూ పాలకవర్గం నిర్ణయం తీసుకోవడాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాకతీయ యూనివర్సిటీ పాలకవర్గం సభ్యులు స్కూల్ కి కేటాయించిన 15 ఎకరాలను వెంటనే వెనక్కి తీసుకోవాలి డిమాండ్ చేశారు. ఖబర్దార్ స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అంటూ నినాదాలు చేశారు. కేయూ వీసీ, ఎమ్మెల్యే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో బీఆర్ఎస్‌వీ నాయకులు భైరపాక ప్రశాంత్, జెట్టి రాజేందర్, పీడీఎస్‌యూ నాయకులు శ్రవణ్, మహేష్, ఏఐఎఫ్డిఎస్ నాయకులు నాగార్జున, సావిత్రి, బీఎస్‌ఏ శ్రవణ్, గణేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు సాయికుమార్, స్వేరోస్ స్టూడెంట్ యూనియన్ నాయకుడు సాయికుమార్, ఏడిఎస్ ఓ మధు, ధర్మ స్టూడెంట్ యూనియన్ నాయకులు అన్నమయ్య అరెస్ట్ ఉన్నారు.

RNI NO : TELTEL/2023/88524
మెదక్ టుడే
MEDAK TODAY తెలుగు దిన పత్రిక...
శుక్రవారం, జూలై 04 2025

# భారీ వర్షాలకు విరిగిపడ్డ కొండచరియలు

**ఉత్తరాఖండ్** జిల్లాలో గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. ఈ వర్షాల కారణంగా ఎక్కడికక్కడ కొండచరియలు విరిగిపడుతున్నాయి సోన్‌ప్రయాగ్ మార్గంలో కొండచరియలు విరిగిపడటంతో దాదాపు 40 మంది కేదార్‌నాథ్ యాత్రికులు చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం అక్కడికి చేరుకొని వారిని రక్షించింది.బుధవారం రాత్రి 10 గంటల ప్రాంతంలో అకస్మాత్తుగా కొండచరియలు విరిగిపడినట్లు అధికారులు తెలిపారు. కేదార్‌నాథ్ యాత్ర మార్గంలో కీలకమైన సోన్‌ప్రయాగ్ సమీపంలో కొండచరియలు విరిగిపడ్డట్లు చెప్పారు. అదే సమయంలో కేదార్‌నాథ్ దామ్ నుంచి తిరిగి వస్తున్న దాదాపు 40 మంది యాత్రికులు అక్కడ చిక్కుకుపోయినట్లు తెలిపారు. వెంటనే స్పందించిన ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. అక్కడ చిక్కుకుపోయిన యాత్రికులను రక్షించినట్లు వివరించారు.బద్రినాథ్, యమునోత్రికి వెళ్లే రహదారులు తీవ్రంగా ప్రభావితమైనట్లు అధికారులు తెలిపారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా సిలైబ్యాండ్ %-% ఓజ్రి మధ్య రహదారిలో కొంత భాగం కొట్టుకుపోయినట్లు చెప్పారు. దీంతో రవాణా పూర్తిగా నిలిచిపోయినట్లు చెప్పారు. అత్యవసర సేవలు కూడా తీవ్రంగా దెబ్బతిన్నట్లు పేర్కొన్నారు. అగ్రఖాల్, చంబా, జఖింధర్, దుఘమందర్‌తో సహా వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.



# మామను పెళ్లాడేందుకు

**పాట్నా:** పెళ్లైన కొన్ని రోజుల్లోనే భర్తను భార్య హత్య చేయించింది. మేనమామను పెళ్లి చేసుకోవాలని భావించిన ఆ మహిళ, భర్తను చంపేందుకు అతడితో కలిసి ప్లాన్ చేసింది. దర్యాప్తు చేసిన పోలీసులు హంతకులతోపాటు ఆమెను అరెస్ట్ చేశారు. మేఘాలయ హనీమూన్ హత్యను తలపించిన ఈ కేసుపై మరింతగా దర్యాప్తు చేస్తున్నారు. బీహార్‌లోని ఔరంగాబాద్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బార్వాన్ గ్రామానికి చెందిన 25 ఏళ్ల ప్రియాంషుతో 20 ఏళ్ల గుంజా దేవికి 45 రోజుల కిందట పెళ్లి జరిగింది.కాగా, మేనమామ అయిన 55 ఏళ్ల జీవన్ సింగ్, గుంజా దేవి మధ్య సంబంధం ఉన్నది. వీరిద్దరూ పెళ్లి చేసుకోవాలని భావించారు. అయితే గుంజా దేవి కుటుంబం ఒప్పుకోలేదు. నెలన్నర కిందట ప్రియాంషుతో బలవంతంగా ఆమెకు పెళ్లి చేశారు. ఈ నేపథ్యంలో పెళ్లైన కొన్ని రోజులకే భర్తను చంపేందుకు గుంజా దేవి, ఆమె మేనమామ జీవన్ సింగ్ కలిసి ప్లాన్ వేశారు.మరోవైపు జూన్ 25న ప్రియాంషు తన సోదరి ఊరికి వెళ్లాడు. రైలులో తిరుగుప్రయాణమై నవీ నగర్ స్టేషన్‌కు చేరుకున్నాడు. తనను పికప్ చేసుకునేందుకు బైక్‌పై ఎవరినైనా పంపాలని భార్య గుంజా దేవికి ఫోన్ చేశాడు. రైల్వే స్టేషన్ నుంచి ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యలో ఇద్దరు వ్యక్తులు ప్రియాంషును కాల్చి చంపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.కాగా, భర్త హత్య తర్వాత గుంజా దేవి ఆ గ్రామం నుంచి పారిపోయేందుకు ప్రయత్నించింది. ఆమెపై అనుమానించిన అత్తింటి వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు గుంజా దేవిని అదుపులోకి తీసుకున్నారు. ఆమె మొబైల్‌ఫోన్ కాల్ డేటాను పరిశీలించారు. మేనమామ జీవన్ సింగ్‌తో నిరంతరం ఆమె మాట్లాడినట్లు తెలుసుకున్నారు.మరోవైపు మేనమామ కాల్ డేటా పరిశీలించగా కాల్పులు జరిపిన వ్యక్తులతో అతడు టచ్‌లో ఉన్నట్లు దర్యాప్తులో తెలిసింది. దీంతో గుంజా దేవి, హంతకులైన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు. పరారీలో ఉన్న జీవన్ సింగ్ అరెస్ట్ కోసం ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. కాగా, సంచలనం రేపిన మేఘాలయ హనీమూన్ హత్యను తలపించిన ఈ కేసు దర్యాప్తు కోసం సిట్ ఏర్పాటు చేసినట్లు ఎస్పీ వెల్లడించారు.



# ఈ 5న సహకార మంత్రిత్వ శాఖ విజయాలపై ఎంజీయూలో జాతీయ సెమినార్

**రామగిరి, జులై 03 :** అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 5వ తేదీన సహకార మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం సాధించిన విజయాలపై నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీలో జాతీయ సెమినార్ జరునుంది. ఇనిస్టిట్యూట్ ఆఫ్ కోఆపరేటివ్ మేనేజ్‌మెంట్ సహకారంతో ఒకరోజు జాతీయ సెమినార్ నిర్వహిస్తున్నట్లు సెమినార్ చైర్మన్, వర్సిటీ కామర్స్ విభాగం ప్రొఫెసర్ ఆకుల రవి గురువారం తెలిపారు. సెమినార్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ జాతీయ సెమినార్‌లో కోఆపరేటివ్ వ్యవస్థ పునరుద్ధరణకు భారత ప్రభుత్వం తీసుకున్న 60 విప్లవాత్మక చర్యలు, గత నాలుగేళ్లలో సహకార వ్యవస్థలో సంస్కరణలు, రైతు ఉత్పత్తి సంస్థలు, మహిళా సాధికారత, సహకార వ్యవస్థ ద్వారా ఉపాధి అవకాశాలపై చర్చించనున్నారు. ఈ సెమినార్‌కు చైర్మన్‌గా కామర్స్ ప్రొఫెసర్ ఆకుల రవి, డైరెక్టర్‌గా ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్ డీన్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి వ్యవహరించనున్నారు.




# సింగరేణి వాసులకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలి.

**సైదాబాద్, జూలై 3 :** ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని సింగరేణికాలనీ వివాదస్పద స్థలంలో గుడిసెలు వేసుకొని జీవిస్తున్న గుడిసెవాసులందరికీ ఇండ్ల పట్టాలు ఇవ్వాలని కోరుతూ హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్ గురువారం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందనను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. సైదాబాద్ మండల పరిధిలోని ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని సింగరేణికాలనీ సర్వేనెంబర్ 65 నుంచి 77 వరకు, 133 పార్ట్‌లోని 25 ఎకరాల స్థలంలో గుడిసెల్లో ఉండే వారందరికీ పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలన్నారు. జిల్లాల నుంచి వలస వచ్చిన పేదలు గుడిసెలు వేసుకొని అందులో జీవిస్తున్న వారందరికీ ఆధార్, ఓటర్, రేషన్ కార్డులు ఇచ్చి, స్థానికంగా గుడిసెల్లో సీసీ రోడ్లు, కరెంట్ వంటి సౌకర్యాలు కల్పించిన అధికారులు పట్టా సర్టిఫికెట్లు కూడా ఇవ్వాలని కోరారు. డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి గుడిసెవాసులకు ఇస్తామని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.



# తుంగభద్ర డ్యాం క్రస్ట్‌గేట్ల ఎత్తివేత

**బళ్లారి(బెంగళూరు):** తుంగభద్ర జలాశయం నుంచి అధికారులు బుధవారం నీటిని విడుదల చేశారు. డ్యాం గరిష్ఠ నీటి నిల్వ సామర్థ్యం 105.788 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 78.100 టీఎంసీలకు చేరాయి. డ్యాం భద్రత దృష్ట్యా ఈ ఏడాది 80 టీఎంసీలకు మించి నీటిని నిల్వ చేయవద్దని నిపుణులు సూచించడంతో అధికారులు ఆరు క్రస్ట్‌గేట్‌లను తెరిచారు. నదిలోకి 17,635 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జలాశయం గరిష్ఠ నీటి మట్టం 1633 అడుగులు కాగా, ప్రస్తుతం 1625.20 అడుగుల వరకూ నీరు చేరింది.నీటి పారుదల సలహా మండలి తీర్మానం మేరకు కాలువలకు నీటి విడుదల ప్రక్రియ మంగళవారం నుంచి మొదలైంది. వివిధ సాగునీటి కాలువలకు 1,701 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. డ్యాంలోకి 32,494 క్యూసెక్కుల వరద నీరు చేరుతోంది. జలాశయం నీటి నిల్వలు గురువారం ఉదయానికి 80 టీఎంసీలు దాటే అవకాశం ఉండటంతో అధికారులు బుధవారం ఉదయం రెండు క్రస్ట్‌గేట్లను ఎత్తి.. తొలుత 4,680 క్యూసెక్కుల నీటిని నదికి వదిలారు. అనంతరం ఇన్‌ఫ్లో పెరుగుతుండడంతో సాయంత్రానికి నాలుగు గేట్లను రెండడుగుల మేరకు ఎత్తి 9,400 క్యూసెక్కుల నీరు నదికి వదిలారు. ఆ తరువాత మరో రెండు గేట్లను ఎత్తారు. మొత్తంగా ఆరు క్రస్ట్ గేట్‌ల నుంచి 17,635 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు.భద్రతకు ప్రాధాన్యంతుంగభద్ర జలాశయం ఎగువ పరివాహక ప్రాంతంలో వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఇన్‌ఫ్లో పెరుగుతూ వచ్చింది. గత ఏడాది 19వ క్రస్ట్‌గేట్ కొట్టుకుపోయాక మిగిలిన క్రస్ట్‌గేట్‌ల పరిస్థితిని కేంద్ర జల సంఘం నిపుణులు పరిశీలించారు. డ్యాం భద్రత దృష్ట్యా ఈ ఏడాది నీటి నిల్వలను 80 టీఎంసీలకు పరిమితం చేయాలని సూచించారు. తాజా నిల్వలు, వరదల నేపథ్యంలో డ్యాం అధికారులు ముందు జాగ్రత్తగా నీటిని నదికి వదులుతున్నారు.జలాశయం భద్రతపై గట్టి నిఘా పెట్టారు. సాధారణంగా జలాశయం నుంచి ఆగస్టులో నదికి నీటిని వదిలేవారు. కానీ ఈ ఏడాది క్రస్ట్‌గేట్‌లపై ఒత్తిడి ఉండకూడదని నెలరోజుల ముందే నీటిని వదులుతున్నారు. జలాశయం చరిత్రలో ఇంత ముందస్తుగా నదికి నీరు వదిలిన సందర్భాలు లేవని బోర్డు అధికారులు అంటున్నారు. ఎల్‌బీఎంసీ, ఎల్లెల్సీ, హెచ్చెల్సీ లాంటి ప్రధాన కాలువలకు ఇప్పటి వరకు నీటిని విడుదల చేయలేదు.ఆ కాలువల మరమ్మతుల నేపథ్యంలో తాత్కాలికంగా ఆలస్యం చేస్తున్నారు. ఈ నెల 10 తేదీ నాటికి కాలువలకు చిన్నపాటి మరమ్మతులన్నీ పూర్తి అవుతాయి. దీంతో అప్పటివరకు జలాలను నదికి వదలాల్సిన పరిస్థితి ఏర్పడింది. 10వ తేదీ నుంచి హెచ్చెల్సీతో పాటు ఎల్లెల్సీకి కర్ణాటక వాటా నీటిని వదలాలని నిర్ణయించారు.



# ఆర్కే బీచ్‌కు బ్లూ ఫ్లాగ్ మంత్రి దుర్గేష్ ఏమన్నారంటే

**విశాఖపట్నం, జులై 3:** రుషికొండ బీచ్‌ను మంత్రి కందుల దుర్గేష్ భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఈరోజు (గురువారం) సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే అన్ని విధాలుగా ఉన్నతమైన స్థానంగా విశాఖ గుర్తింపు పొందిందని వెల్లడించారు. రుషికొండ బీచ్‌కు బ్లూ ఫ్లాగ్ రావడం అనేది అంత సామాన్యమైన విషయం కాదన్నారు. ఈ బ్లూ ఫ్లాగ్ గుర్తింపు కలకాలం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ బీచ్ పరిశుభ్రత అనేది రాజకీయ నాయకులు, అధికారులపైనే కాకుండా స్థానికంగా ఉండే ప్రజలపైన కూడా ఉందన్నారు.గత ప్రభుత్వం నిర్లక్ష్యం వలన బ్లూ ఫ్లాగ్ గుర్తింపుపై కొన్ని ఇబ్బందులు వచ్చాయని విమర్శించారు. ఇప్పటికే పరిశుభ్రతపై 24 లక్షల రూపాయలు ఖర్చు చేయడానికి నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాంతం బీచ్ కాకుండా రాష్ట్రంలో మరో బీచ్‌కు బ్లూ ఫ్లాగ్ గుర్తింపు తీసుకొచ్చే విధంగా కృషి చేస్తున్నామన్నారు. పాండిచ్చేరి ప్రభుత్వంతో మాట్లాడి క్రూజ్‌ను మళ్ళీ తీసుకురావడం జరిగిందని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు .రుషికొండ బీచ్ ప్రత్యేకమైంది: ఎమ్మెల్యే గంటాగత సంవత్సరం కాలంగా రాష్ట్రంలో ఒక పక్క సంక్షేమం, మరో పక్క అభివృద్ధి పాలన సాగిస్తున్న ఏకైక వ్యక్తి చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కొనియాడారు. రాష్ట్రంలోనే బ్లూ ఫ్లాగ్ గుర్తుం పున్న ఏకైక బీచ్ రుషికొండ బీచ్ అని తెలిపారు. ఫైనాన్షియల్ క్యాపిటల్‌గా వైజాగ్ అభివృద్ధి చెందుతుందన్నారు. మొన్ననే టీసీఎస్ వచ్చిందని.. గూగుల్ కూడా దాదాపు రావడానికి ఖాయమైందన్నారు. అత్యధికంగా పర్యాటకులు సందర్శించే ప్రాంతంగా రుషికొండ బీచ్ ప్రత్యేకమైనదని అని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు.



# తిట్టినందుకు తల్లీకొడుకుల గొంతు కోసి చంపిన పనిమనిషి

**న్యూఢిల్లీ:** ఢిల్లీలోని లాజ్‌పత్ నగర్‌లో దారుణమైన మర్డర్ జరిగింది. ఇంట్లో పనిచేసే వ్యక్తి.. యజమానురాలితో పాటు ఆమె కుమారుడిని హత్య చేశాడు. ఈ ఘటన బుధవారం సాయంత్రం జరిగింది. 42 ఏళ్ల రుచికా సివాని, ఆమె కుమారుడు 14 ఏళ్ల క్రిష్‌ను గొంతు కోసి చంపాడు. పని మనిషిపై అరిచినందుకు అతను ఇద్దర్నీ హత్య చేసినట్లు తెలుస్తోంది. రుచిక భర్త కుల్దీప్ సవానీ రాత్రి 9.30కు ఇంటికి వెళ్లాడు. ఇంటి తలుపు మూసి ఉండడంతో భార్యను పిలిచాడు. కానీ ఎంత సేపటికి రెస్పాన్స్ రాకపోవడంతో అతనికి అనుమానం వచ్చింది. గేటుతో పాటు మెట్ల వద్ద రక్తపు చుక్కలు కనిపించాయి. దీంతో అలర్ట్ అయిన కుల్దీప్.. పోలీసు కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేశాడు.భార్య, కుమారుడు మిస్సైనట్లు పేర్కొన్నాడు. ఇంటికి వచ్చిన పోలీసులు తలుపును పగలగొట్టారు. తన మంచం పక్కన రుచిక శవంలా పడి ఉన్నది. షర్ట్‌తో పాటు ఆమె తల వద్ద రకప్తు మరకలు ఉన్నాయి. పదో తరగతి చదువుతున్న క్రిష్.. బాత్రూమ్ ఫ్లోర్‌లో రక్తపు మడుగులో ఉన్నాడు. లాజ్‌పత్ నగర్‌లోని రుచికకు గార్మెంట్ షాపు ఉన్నది. ఈ కేసులో డ్రైవర్‌గా, హెల్పర్‌గా పనిచేస్తున్న ముకేశ్‌ను పోలీసులు అరెస్టు చేశారు.సిటీ నుంచి తప్పించుకుంటున్న సమయంలో అతన్ని పట్టుకున్నారు. తనను తిట్టడం వల్లే రుచిక, ఆమె కొడుకును చంపినట్లు ముకేశ్ అంగీకరించాడు. అసలు కారణం ఏంటో తెలుసుకునేందుకు పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. నిందితుడు 24 ఏళ్ల ముకేశ్ స్వంత రాష్ట్రం బీహార్. ఢిల్లీలోని అమర్ కాలనీలో అతను ఉంటున్నాడు. మృతదేహాలను పోస్టుమార్టమ్ కోసం పంపారు. ఫోరెన్సిక్ బృందాలు రంగంలోకి దిగాయి. సమీపంలోని సీసీటీవీ ఫూటేజ్‌ను పరిశీలిస్తున్నారు.



# బైక్ ట్యాక్సీ సేవలకు కేంద్రం ఓకే

**బెంగళూరు:** బెంగళూరు మహానగరంలో ట్రాఫిక్ అంటేనే ఒక పెద్ద చర్చ. ఆఫీసువేళల్లో రావాలన్నా పోవాలన్నా ఎంతసమయం పడుతుందో చెప్పలేని పరిస్థితి. ప్రజారవాణాలో బీఎంటీసీ బస్సులు, మెట్రోతోపాటు ఆటోలు, క్యాబ్ వంటి సదుపాయాలు ఉన్నాయి. ఆటో, క్యాబ్ చార్జీలతో పోలిస్తే తక్కువ ధరకే బైక్‌ట్యాక్సీ సేవలు అందుబాటులో ఉన్నాయి. సొంత బైక్‌లపై సర్వీసు ఇస్తున్నారని,తాము పలు ట్యాక్స్‌లు చెల్లిస్తున్నామంటూ బైక్ ట్యాక్సీల వల్ల తమ ఉపాధి కోల్పోతోందంటూ పలు ఆటో సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. సొంత ద్విచక్ర వాహనాలను రవాణా వాహనాలుగా ఎలా అనుమతిస్తారని ఇది కేంద్రప్రభుత్వ మార్గదర్శకాలకు వ్యతిరేకమని హైకోర్టు సూచించడంతో జూన్ 16న రాష్ట్రపభ్రుత్వ బైక్ ట్యాక్సీ సేవలను రద్దు చేసింది. కాగా హైకోర్టు ఏకసభ్య ధర్మాసనం తీర్పును సవాల్ చేస్తూ ఫుల్‌బెంచ్‌ను బైక్‌సేవల సంస్థలు ఆశ్రయించాయి.- ఈ నేపథ్యంలో బైక్ ట్యాక్సీ యాప్ సేవలందిస్తున్న ర్యాపిడో, ర్యాపిడో తదితర సంస్థలు అందుకు నిబంధనలు ఉంటే వాటిని పాటిస్తామంటూ తమ అభ్యంతరం వ్యక్తం చేశాయి. బైక్ ట్యాక్సీ సేవలు బెంగళూరుతోపాటు మైసూరు, మండ్య, దావణగెరె, రామనగర తదితర నగరాలలో ఉన్నాయి. బైక్ ట్యాక్సీసేవలలో అత్యధికంగా యువత ఉన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో తమ ఉపాధి కోల్పోతుందని పలుమార్లు నిరసన తెలిపారు. 2021లో ప్రారంభమైన ఎలక్ట్రిక్ బైక్ ట్యాక్సీసేవలను మహిళల సురక్షత, చట్టాల లోపాల నేపథ్యంలో 2024లో రాష్ట్రప్రభుత్వం ఉపసంహరించుకుంది.కాగా కేంద్రప్రభుత్వ రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వశాఖ మంగళవారం పలు మార్గదర్శకాలు చేసింది. ప్రైవేట్ బైక్‌లను ప్రయాణీకుల సంచారానికి ఉపయోగించాలంటే అగ్రిగేటర్‌లు రాష్ట్రప్రభుత్వాల అనుమతి పొందాల్సి ఉంటుంది. దీంతో ట్రాఫిక్ రద్దీ, కాలుష్య నియంత్రణ, ధర నిర్ణయం, స్థానికులకు రవాణా సదుపాయ అవకాశాలు ఉంటాయి.రాష్ట్ర ప్రభుత్వాలు మోటారు వాహనాల సెక్షన్ 67 సబ్ సెక్షన్ (3) కింద అగ్రిగేటర్‌లకు ప్రైవేట్ వాహనాలకు ప్రయాణీకుల సంచారానికి అవకాశం ఉందని పేర్కొంది. ఇందుకుగాను అగ్రిగేటర్‌ల నుంచి రోజువారీ, వారపు, పదిహేను రోజులకోసారి ట్యాక్స్ పన్ను విధించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో అనే ఉత్కంఠ నెలకొంది.




# గాజాపై ఐడీఎఫ్ భీకర దాడులు 82 మంది పాలస్తీనియన్లు మృతి

**గాజా** హమాస్ అంతమే లక్ష్యంగా గాజాపై ఇజ్రాయెల్ దళాలు విరుచుకుపడుతున్నాయి. ఐడీఎఫ్ జరుపుతున్న ఈ దాడుల్లో అనేక మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోతున్నారు. తాజాగా గాజా పై ఇజ్రాయెల్ దళాలు గత రాత్రి వరుస వైమానిక దాడులకు పాల్పడ్డారు. పలు చోట్ల కాల్పులు జరిపారు. ఈ దాడుల్లో దాదాపు 82 మంది పాలస్తీనియన్లు మరణించినట్లు గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. అందులో 38 మంది మానవతా సాయం కోసం ఎదురుచూస్తున్న వారే. ఇక అనేక మంది గాయపడినట్లు పేర్కొంది. గాయపడ్డ వారు ప్రస్తుతం ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నట్లు వెల్లడించింది.గాజాలో 58 వేలు దాటిన మృతుల సంఖ్యఇజ్రాయెల్-హమాస్ మధ్య యుద్ధం అక్టోబర్ 2023లో ప్రారంభమైన విషయం తెలిసిందే. హమాస్ ఇజ్రాయెల్‌లోని అనేక ప్రాంతాలపై దాడి చేసింది. ఈ దాడుల్లో 1200 మందికిపైగా ఇజ్రాయెల్ పౌరులు మరణించారు. ఆ తర్వాత ఇజ్రాయెల్ ప్రతీకారంలో ఇప్పటివరకు 58 వేలకుపైగా పాలస్తీనియన్లు మరణించారు. గాజాలో పెద్ద సంఖ్యలో జనాభా నిరాశ్రయులయ్యారు. వేలాది మంది ఆకలి బాధలను ఎదుర్కొంటున్నారగాజాలో 60 రోజుల కాల్పుల విరమణ :ట్రంప్ గాజా అంశంలో తమ ప్రతినిధులు ఇజ్రాయెల్‌తో సుదీర్ఘ చర్చలు చేపట్టారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపిన విషయం తెలిసిందే. గాజాలో 60 రోజుల కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ అంగీకరించిందని, ఆ సమయంలో అన్ని పార్టీలతో కలిసి యుద్ధాన్ని ఆపేందుకు ప్రయత్నిస్తామన్నారు. శాంతి ఒప్పందం కోసం ఖతార్, ఈజిప్ట్ తీవ్రంగా ప్రయత్నించాయని, వాళ్లే దీనికి సంబంధించిన తుది ప్రతిపాదన చేస్తారన్నారు. మిడిల్‌ఈస్ట్ మంచి కోసం హమాస్ ఆ ఒప్పందాన్ని అంగీకరిస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. అయితే, గాజాపై యుద్ధాన్ని పూర్తిగా ఆపేస్తామంటేనే ఒప్పందాన్ని అంగీకరిస్తామని హమాస్ సంస్థ తెలిపింది.హమాస్‌ను పూర్తిగా తుడిచిపెట్టేస్తాం : ఇజ్రాయెల్ ప్రధాని గాజా(లో 60 రోజుల పాటు కాల్పుల విరమణ పాటించేందుకు ఇజ్రాయెల్ అంగీకరించినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. ట్రంప్ ప్రకటన వేళ ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ కీలక వ్యాఖ్యలు చేశారు. హమాస్‌ను పూర్తిగా తుడిచిపెట్టేస్తామని వ్యాఖ్యానించారు. 'హమాస్ ఉండదు.. హమస్థాన్ ఉండదు. ఆ సంస్థను పూర్తిగా తుడిచిపెట్టేస్తాం' అని వ్యాఖ్యానించారు.



printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail medaktoday89@gmail.com-cll, 9948265095-9494117870..Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, medaktoday89@gmail.com 9948265095..